
నవాబుపేటలో 78 అడుగుల జాతీయ పతాకం


నవాబుపేట ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన


పెద్దపల్లిలో..


కొకుంట్లలో రైతు పొలంలో..


పాలమూరు యూనివర్సిటీలో..


జిల్లాకేంద్రంలో జెండాను ఎగురవేస్తున్న డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, పాలమూరు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి


బాదేపల్లి జెడ్పీహైస్కూల్‌లో నృత్యం చేస్తున్న చిన్నారులు


బాదేపల్లిలో విద్యార్థుల ప్రత్యేక విన్యాసం


చిన్నచింతకుంటలో..

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్య్రం

సాక్షినెట్‌వర్క్‌: జిల్లావ్యాప్తంగా గురువారం స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎందరో మహనీయుల పోరాటం, త్యాగఫలమే స్వాతంత్య్రమని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. వినోద్‌కుమార్, సంజీవ్ ముదిరాజ్, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలో ప్రత్యేక వేషధారణలో చిన్నారులు


జిల్లా కేంద్రంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేందిర

- జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ రీజినల్ కార్యాలయంలో ఆర్‌ఎం శ్రీదేవి జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా యువజన, క్రీడలశాఖ కార్యాలయంలో డీవైఎస్‌ఓ ఎస్.శ్రీనివాస్ జెండాను ఎగురవేశారు. ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ చౌరస్తాలో వేడుక నిర్వహించారు.
- స్వాతంత్య్ర ఫలాలు ప్రజలకు అందిస్తున్నామని జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్‌రెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంపై జెండా ఎగురవేశారు. పీఆర్ ఈఈ నరేందర్‌రెడ్డి, ఎంపీడీఓ కరుణశ్రీ, ఎంపీఓ శంకర్ నాయక్, సూపరిండెంటెంట్ శ్రీహరి, రవి, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.
- మిల్లి మహాజ్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. చీఫ్ ప్యాట్రన్ ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్‌పాషా, కోకన్వీనర్ తఖీ హుస్సేన్, ఆయా పార్టీలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.
- అల్ మదీనా కళాశాలలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, న్యాయవాది సజ్జాద్, నేమతుల్లా, గఫార్ అహ్మద్, ముజఫర్ తదితరులు పాల్గొన్నారు. బుద్ధభవన్ ఆవరణలో వీకేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మొక్కలు నాటినట్లు సభ్యులు తెలిపారు.
- పాలమూరు యూనివర్సిటీలో పీయూ ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, కంట్రోలర్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ బషీర్‌అహ్మద్, చంద్రకిరణ్, విజయలక్ష్మి, శాంతిప్రియ, కిషోర్, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు. జేపీఎన్‌సీలో చైర్మన్ రవికుమార్ జెండాను ఆవిష్కరించారు.
- సీపీఐ కార్యాలయం ఆవరణలో వేడుకల్లో జిల్లా కార్యదర్శి బాలకిషన్, సురేష్, రాము, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.
- బీఆర్‌ఎస్ కార్యాలయంలో మున్సిపల్ మాజీ చైర్మన్‌నర్సిములు, నాయకులు గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, నవకాంత్, అన్వర్, ప్రశాంత్, సత్యం, బాల్‌రాజు, వెంకట్రాములు పాల్గొన్నారు.
- టీఎన్‌జీఓ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, నాయకులు చంద్రనాయక్, కృష్ణమోహన్, శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణకుమార్ పాల్గొన్నారు.
- జడ్చర్లలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ పాలాది సారిక, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.
- దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎస్‌ఐ నాగన్న ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.
- భూత్పూర్ పరిధిలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, తహసీల్దార్ తహసీల్దార్ రాజు, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్, సీఐ రామకృష్ణ, ఎస్‌ఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.
- గండేడ్ పరిధిలో ఎంపీడీఓ దేవన్న, తహసీల్దార్ నాగలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, హెచ్‌ఎం జనార్దన్, మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.
- చిన్నచింతకుంట పరిధిలో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ సురేందర్‌రెడ్డి, ఎస్‌ఐ శేఖర్, వ్యవసాయ అధికారి రాజేష్‌ఖన్న తదితరులు పాల్గొన్నారు.
- అప్పంపల్లి ప్రాథమిక పాఠశాలలో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- బాలానగర్‌లో ఎస్‌ఐ తిరుపాజీ, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- మిడ్జిల్‌లో ఎంపీడీఓ గీతాంజలి, తహసీల్దార్ రాజునాయక్, ఎస్‌ఐ శివనాగేశ్వర్‌నాయుడు, నాయకులు అల్వాల్‌రెడ్డి, గౌస్, సుదర్శన్, వెంకట్‌రెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.
- అడ్డాకుల, మూసాపేట మండలాల్లో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.
- మహమ్మదాబాద్‌లో తహసీల్దార్ తిరుపతయ్య, ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- రాజాపూర్‌లో ఎస్‌ఐ రవి, తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీఓ మశ్చందర్ జెండా ఎగురవేశారు.
- నవాబుపేటలో వివిధ పాఠశాలల విద్యార్థులు 78 అడుగుల భారీ జెండాతో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ తొలిదశ ఉద్యమ నాయకుడు రంగారావును అధికారులు ఘనంగా సన్మానించారు.

ఎస్పీ కార్యాలయంలో..

మహబూబ్‌నగర్ జిల్లా పరిపాలన, శాంతిభద్రతల పరంగా రాష్ట్రంలో ఉన్నత స్థాయిలో ఉందని ఎస్పీ డి.జానకి అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని ఎస్పీ కార్యాలయం ఎదుట, క్యాంపు కార్యాలయంలో జెండాను ఎగుర వేశారు. అదనపు ఎస్పీలు రాములు, సురేష్‌కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా జైలులో జైలు సూపరిటెండెంట్ వెంకటేశం జాతీయ జెండాను ఎగుర వేశారు. జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మ జాతీయ జెండాను ఎగుర వేశారు. పాలమూరు మెడికల్ కళాశాలలో జెండాను డైరెక్టర్ రమేష్, జనరల్ ఆస్పత్రిలో సూపరిటెండెంట్ డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ స్వరాజ్య లక్ష్మీ జెండా ఆవిష్కరించారు.

కోర్టులో..
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కోర్టులో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.పాపిరెడ్డి జెండాను ఎగురవేశారు. అదేవిధంగా జిల్లా బార్ అసోసియేషన్ భవనంపై బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి జెండా ఎగురవేశారు.


జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ జానకి

- కొకుంట్లలో రైతు దేశమోని రాములు తన వ్యవసాయ పొలంలో జెండా పండుగ నిర్వహించారు. కూలీలతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.
- పెద్దపల్లిలో బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో పంట పొలాల్లో జాతీయ పతాకావిష్కరణ చేశారు. జిల్లా అధికారప్రతినిధి బుక్క నవీన్, మండల నాయకులు శివశంకర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.


మిడ్జిల్‌లో..


భూత్పూర్‌లో..

పాలమూరు మున్సిపల్‌లో..



పట్టణాన్ని మొదటి స్థానంలో నిలుపుదామని పాలమూర్ మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.


రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌లో..

పాఠశాలల అభివృద్ధికి కృషి



జడ్చర్ల టౌన్: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ ద్వారా పరిశ్రమల నుంచి నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. బాదేపల్లి జెడ్పీహైస్కూల్‌లో స్వాతంత్య్ర దినోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. స్కూల్ అభివృద్ధి కోసం రూ.25లక్షలు ఇవ్వాలని పరిశ్రమలను కోరినట్లు తెలిపారు. ముందుగా ప్రకటించినట్లుగా విద్యార్థులకు షూ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. మొత్తం 27వేల ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. వాటిలో 15వేలు వచ్చాయని, పంపిణీ చేస్తున్నామన్నారు. తానే స్వయంగా ఆరోతరగతి విద్యార్థి వీక్షితకు షూ తొడిగారు. ఎంఈఓ మంజులాదేవి, తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి, హెచ్‌ఎం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు మున్సిపాలిటీకి రెండో బహుమతి



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం నిర్వహించిన ప్రదర్శనలో పాలమూరు మున్సిపాలిటీ శకటానికి రెండో బహుమతి దక్కింది. అలాగే ఉత్తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులు మున్నెమ్మ, రంగయ్య, మున్సిపల్ సిబ్బంది సత్యం, ప్రణీత్, అటెండర్ రాముకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, ఎంఈ యు.బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అదుపుతప్పి లారీ బోల్తా



గండేడ్: ఓ లారీ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన మండలపరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా.. మహారాష్ట్ర నుంచి కోళ్ల దాణా లోడుతో లారీ చెన్నైకి బయలుదేరింది. బుధవారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో గొల్లగడ్డ గేటు దాటిన తర్వాత చిన్న వాగు బ్రిడ్జి దాటాక డ్రైవర్ ఆకాశ్ నిద్రమత్తులోకి జారుకున్నాడు. దీంతో లారీ ఎడమ వైపు నుంచి రోడ్డు దాటుకుని పూర్తిగా కుడివైపునకు వచ్చింది. రోడ్డు పక్కన పోసిన మట్టి వల్ల కిందికి జారిపోయి కొద్దిలోని వరిచేనులో పడింది. తేరుకున్న డ్రైవర్, క్లీనర్‌లు మెల్లగా లారీ క్యాబిన్ నుంచి బయటకు వచ్చారు. కాగా వారికి ఎలాంటి గాయాలు కాలేదు. నిద్ర పోవడం వల్లే ప్రమాదం జరిగిందని డ్రైవర్ తెలిపారు. ఆకాశ్ తెలిపాడు.

నేడు వైద్యశిబిరం

రాజాపూర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం అధికారి సురేష్‌నాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరానికి 50 సంవత్సరాలు నిండిన వారందరూ తమ ఆధార్‌కార్డులను తీసుకుని రావాలని సూచించారు. స్థానిక అధికారి హరికుమార్, డాక్టర్లు రాజేందర్, శైలజ, స్వరూప పాల్గొంటారని తెలిపారు.

గండేడ్: పగిడ్యాల్‌లో శుక్రవారం టీబీ క్యాంపు నిర్వహించనున్నట్లు గండేడ్ మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశం మేరకు సబ్‌సెంటర్ వద్ద కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు.

పేరూర్‌లో నేటి నుంచి విగ్రహాల ప్రతిష్ఠ

దేవరకద్ర: కొకుంట్ల మండలం పేరూర్‌లో దేవతా మూర్తుల పున: ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం నుంచి ప్రారంభం అవుతుందని దేవస్థాన కమిటీ వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణేశ, శివ, సీతారామాంజనేయ స్వామి ఆలయంలో నాలుగు రోజుల పాటు కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తిచేశారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉండి గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పరిష్కరించని సమస్యలను పరిష్కరించాలని, 3వ తరగతి వరకు విద్యార్థులకు అంగన్‌వాడీలకు అప్పగించాలని చేసిన ప్రతిపదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిప్యూటీ డీఈఓ తదితర పోస్టులను భర్తీ చేయాలన్నారు. లింగారెడ్డి, శ్రీశైలం, గంగాధర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయజెండాకు అవమానం

దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలో జాతీయజెండాకు అవమానం జరిగింది. గురువారం పాత బస్టాండ్‌లోని కాంగ్రెస్ జెండా కట్ట వద్ద నాయకులు జెండాను తలకిందులుగా ఎగురవేశారు. కాగా వెంటనే తప్పును గుర్తించి కిందికి దించి సరిచేసి మళ్లీ పతాకావిష్కరణ చేశారు.

సిగ్నల్‌గడ్డపై ట్రాఫిక్ కష్టాలు


నిలిచిపోయిన వాహనాలు

- ఎమ్మెల్యేకు సైతం తప్పని అవస్థ

జడ్చర్ల టౌన్: షరా మామూలే అన్నట్లుగా స్వాతంత్య్ర దినోత్సవం రోజు సైతం సిగ్నల్‌గడ్డపై ట్రాఫిక్ సమస్య వేధించింది. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ట్రాఫిక్‌జాం కొనసాగింది. దీంతో పోలీసులు వాహనాలను క్రమబద్ధీకరించేందుకు ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలు, కళాశాలలు ఒకేసారి వదలటంతో పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డుపైకి వచ్చాయి. నేతాజీరోడ్, కల్వకుర్తిరోడ్, ఇటు ఎల్‌ఐసీ కార్యాలయం వరకు వాహనాలు నిలిచాయి. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సైతం ట్రాఫిక్‌లో కొద్దిసేపు ఇరుక్కుపోయారు. కాగా పోలీసులు ఆయన వాహనం వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నప్పటికీ కాంట్రాక్టర్ మాత్రం తన వైఖరి మార్చుకోకుండా పనులను నెమ్మదిగా చేస్తుండటం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ దృష్టికి సమస్యలు

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు కలెక్టర్ విజయేందిరకు బుధవారం రాత్రి సీఐటీయూ నాయకులు వివరించారు. దశలవారీగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ కమిషనర్, సభ్యులు పట్టించుకోవటం లేదని వివరించారు. స్పందించిన కలెక్టర్ సమస్యలపై విచారించేందుకు జెడ్పీసీఈఓను పంపిస్తామని హామీ ఇచ్చినట్లు మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ గురువారం విలేకరులకు తెలియజేశారు.

రూ. 1,18,904 రికవరీకి ఆదేశాలు

నవాబుపేట: ఉపాధి పనిలో జరిగిన పనులకు సంబంధించి జరిగిన సామాజిక తనిఖీలో మండలం మొత్తం రూ. 1,18,904 రికవరీకి అధికారులు ఆదేశాలు జారీచేశారు. బుధవారం అర్ధరాత్రి వరకు జరిగిన 14వ సామాజిక తనిఖీలో 54 గ్రామాలకు చెందిన పనులు పరిశీలించారు. అక్కడక్కడా పనికి రాకపోయినా కూలీకి డబ్బులు పడటం లాంటి ఘటనలు చోటు చేసుకున్నట్లు గుర్తించారు. దీంతో వాటిపై విచారణ జరిపి రికవరీలకు ఆదేశాలు ఇచ్చారు. డీఆర్డీఓ ముసాయిదాబేగం, ఏపీడీ ప్రసాద్, ప్రేమలత, సంతోష్, ఎంపీడీఓ జయరాం నాయక్, ఏపీఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ ర్యాంకర్లకు సన్మానం

నవాబుపేట: ఇటీవల జరిగిన జేఎల్ ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ సాధించిన యువకులను నాయకులు ఘనంగా సన్మానించారు. కాగా మొరంబాయికి చెందిన రాజు 10, వెంకటయ్య 18వ ర్యాంక్ సాధించినట్లు వివరించారు. వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు



బహుమతులు, విరాళాల అందజేత


నిజాలపూర్‌లో కంప్యూటర్ల అందజేత


దేవరకద్రలో ..

సాక్షినెట్‌వర్క్: దేవరకద్రలో భవిత ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పది, తొమ్మిదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు గురువారం నగదు పారితోషికాలను అందజేశారు. ప్రతినిధులు డాక్టర్ సలీమ్, రమేశ్‌శెట్టి, హెచ్‌ఎమ్‌లు రామలింగం, నాగేంద్రమ్మలు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో స్కాలర్ షిప్‌లను పంపిణీ చేశారు.

- మూసాపేట మండలం పోల్కంపల్లి పాఠశాలలో పది ఫలితాల్లో ప్రతిభ చూపిన నీరజ, కీర్తనలకు నగదు బహుమతులు అందించారు. రజినీకాంత్‌రెడ్డి, హెచ్‌ఎం నాగయ్య ఉన్నారు.
- వేములలో అంగన్‌వాడీ పిల్లలకు హెచ్‌బీఎల్ పవర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ పీడీ జరీనాబేగం, సీడీపీఓ అరుణ, సూపర్‌వైజర్ అనసూయ, హెచ్‌బీఎల్ సీనియర్ మేనేజర్ యాదగిరిరెడ్డి, యూత్ క్లబ్ అధ్యక్షుడు గుజ్జుల గణేష్‌నాయుడు ఉన్నారు.
- నిజాలాపూర్‌లో ధ్యాన ధర్మ ఆశ్రమ మాస్టర్ రాము స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గురువారం 5 కంప్యూటర్లను ఉచితంగా అందజేశారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు గోవర్ధన్‌సాగర్, గ్రామస్తులు డీఎస్.మధుసూదన్, చంద్రశేఖర్, రామకృష్ణ, వెంకట్రాములు తదితరులు ఉన్నారు.
- నవాబుపేట పరిధిలోని లింగంపల్లి జెడ్పీ స్కూల్‌కు వాషింగ్‌టన్ తెలంగాణ యూనియన్ ఆధ్వర్యంలో రూ. 4 లక్షల విలువైన డ్యూయల్ డెస్కు బెంచీలు అందించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజేష్ బృందాల, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, శైలేష్, శ్రావణి, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్ధరాత్రి వరకు జనజాగరణ


మాట్లాడుతున్న రాములు

జడ్చర్ల టౌన్: క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో కార్మిక ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ బుధవారం అర్ధరాత్రి వరకు జనజాగరణ పేరుతో సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ముఖ్య అతిథిగా రైతుసంఘం రాష్ట్ర నాయకులు రాములు హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తోందన్నారు. దేశాన్ని రక్షించుకునేందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు తెలుగు సత్తయ్య, ఆకుల వెంకటేశ్, కృష్ణ, మహేష్, విద్యాసాగర్, చెన్నకేశవులు, రాజు, శ్రీనివాస్, నాగమ్మ, అంజమ్మ, విజయ, బాలమణి పాల్గొన్నారు.